విలేకరులు కావలెను
మెదక్ టుడే తెలుగు దినపత్రిక,జ్వాల తెలుగు న్యూస్ చానల్‌లో పనిచేయుటకు,తెలంగాణ, ఏపీలో నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
సి.హెచ్ శివ కుమార్
9494117870,
9553335493

RNI NO,TELTEL/2023/88524
# మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

బుధవారం, డిసెంబర్ 04 2024 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 58



● హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా ● ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు ● నిధులు తెస్తరా? గుజరాత్‌కు వలసపోతారా? ● కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి ● మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం ● ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు ● కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి ● పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్‌దే
● రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

హైదరాబాద్,డిసెంబర్3: దేశంలో ఢిల్లీ సహా పలు నగరాలు కాలు ష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవు తుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాట ర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుం డా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరిం చారు. చెరువులు, నాలాలు, కుం టల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు.మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ఎన్ని ని ధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి.రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చె ప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షా ళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుం చి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి, ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు.మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకువస్తారో వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధిం చాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండి పడ్డారు.

వివరాలు 2లో

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

● బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
● భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
● చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



చండీఘడ్,డిసెంబర్3: రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉంద న్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు

వివరాలు 2లో



# శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

/హైదరాబాద్,డిసెంబర్3: శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంత్రాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై

# సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

● తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ




# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

● బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం ● రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం ● నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం ● ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




# 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం ● రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు ● ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు ● ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన ● లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



/హైదరాబాద్,డిసెంబర్3: తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా

వివరాలు 2లో

# పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు






# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

న్యూఢిల్లీ,డిసెంబర్3: గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం

వివరాలు 2లో

## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



హనుమకొండ, నవంబర్ 3: హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

/హైదరాబాద్,డిసెంబర్3: మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.




## హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో మంగళవారం "ప్రజాపాలన-ప్రజా విజయోత్స వాలు' నిర్వహించారు. హైదరాబా ద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారం భ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూ గర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.1 50 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు. సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకు స్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండ ర్ పాసులకు సీఎం చేతుల మీదు గా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. **ప్రపంచంతో మన హైదరాబాద్ పోటీ...** గతేడాది డిసెంబర్ 3నే ప్రజా పాలనకు ప్రజలు తీర్పు ఇచ్చా రని అన్నారు. ప్రపంచంతో హైదరా బాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘా టించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామ ని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తు న్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్ల తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభి వృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నా రు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చా యని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రె స్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజ య్‌భాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాం లోనే హైదరాబాద్ కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. అదేవిధంగా అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణి హారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరిం చామంటే హైదరాబాద్ కుడా అలా గే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నా యన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబో యే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నా మని చెప్పా రు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయ పడుతున్నారన్నారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమ ర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్ కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశా రు. గుజరాత్‌కు మోదీ నిధు లు తీసుకెళ్తుంటే కిషన్‌రెడ్డి గుడ్లప్ప గించి చూస్తున్నారని ధ్వజమెత్తా రు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజ మెత్తారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం.. చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పా లని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.3 5 వేల కోట్లు అవసరం అవుతాయ న్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలి పారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకు వస్తా రో వాళ్ల ఇష్టమన్నారు. తెలంగాణ కు మాత్రం నిధులు సాధించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృ త్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మం త్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటాం అంటే ఓప్పు కోమని హెచ్చరిం చారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.

## నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధా వులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజి నీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు.

## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం


**• బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం • రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం • నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం**
**• ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**




/హైదరాబాద్,డిసెంబర్3: భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

**• తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం**
**• ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ**



హైదరాబాద్,డిసెంబర్3: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవ హారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహా నికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయ స్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమద్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది. కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి పేజీ తరువాయి)



అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వా డ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తని ఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమా నస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ర్యాలీ

- సేఫ్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం - ఆర్టీసీ బస్టాండ్ నుంచి హైవే పై భారీ ర్యాలీ






**తూప్రాన్, డిసెంబర్ 03, మెదక్ టుడే న్యూస్.** సురక్షితమైన ప్రయాణం తో గమ్యం చేరితే బాగుంటుందని అందుకె ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ మంగళవారం ఉదయం తూప్రాన్ బస్టాండ్ నుంచి హైవే పై తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ప్రయాణికులకు చైతన్యం కల్పించారు. సేఫ్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ను శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కన్నులకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని తూప్రాన్ పోలీసులు లాంఛనంగా ప్రారంభించారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహన చోదకులకు పుష్ప గుచ్చం ఇచ్చి ముందు జాగ్రత్త చర్యగా హెల్మెట్ ధరించాలని కోరారు. అంతే గాకుండా మద్యం, మాదక ద్రవ్యాల వినియోగంతో కుటుంబాలు రోడ్డున పడడం తోపాటు జీవితం చిన్నాభిన్నం అవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితులు మొబైల్ ఫోన్ కు ఫోన్ చేసి ఓ టి పి అడిగితే ఎలా బాధులివాలనే పలు ఆసక్తి కర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ విషయాలపై వ్యాస రచన, డెబెట్ నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారావు, డీన్ అశోక్, సి అండ్ ఐకాన్ ఇన్చార్జి రాజేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి




**తూప్రాన్, డిసెంబర్ 03, మెదక్ టుడే న్యూస్.** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు పురపాలక సంఘం పరిధిలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ





నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యూటీ పార్లర్ ను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్ చెక్కు మరియు బ్యాంకు లికేట్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, భగవాన్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, రవీందర్ రెడ్డి, బాణాపురం రాజు, మామిడి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బజారు విశ్వరాజ్, మహేందర్ రెడ్డి, దీపక్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, చిట్టిమిల అనిల్, ఎండి ఉమర్, దుర్గం నాగేష్, విఠల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జింక మల్లేశం, అజార్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక మానవీయ సాహిత్య స్ఫూర్తి కె.సచ్చిదానందన్

**మెదక్ టుడే : హైదరాబాద్ ప్రతినిధి,**





నాకు ఈ భూమ్మీద ఇక తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికే నాకు హెచ్చరిక వచ్చేసింది. ఇక నాకు మిగిలిన కాలాన్ని పూర్తిగా నేను రాయడానికే వినియోగించ దలుచుకున్నా. నా లాప్ టాప్‌తోనే గడపదలుచుకున్నా. నేను ఇప్పటిదాకా పనిచేస్తున్న అన్ని సంస్థల నుండి స్వచ్ఛందంగా వైదొలగుతున్నా. అయ్యప్ప పాణీకర్ ఫౌండేషన్, అత్తూర్ రవివర్మ ఫౌండేషన్, సాహిత్య అకాడెమీ, దేశీయ మానవికావేది తదితర అన్ని సంస్థల నుండి, విభిన్న సంస్థలు ఇంగ్లిష్ లో మలయాళంలో నాకు అప్పజెప్పిన వివిధ సంపాదక బాధ్యతలనుండీ వైదొలగుతున్నా. నాకు ఈ వయసులో అనూహ్యంగా వచ్చిన ఈ అనారోగ్యం వల్ల నా జీవితం ముందులా ఉండలేదు. ఉండబోదు కూడా. గత ఆరునెలల్లో సంకేతాలు ఎక్కువయ్యాయి. ఇక ఉపన్యాసాలు ఉండవు. ప్రయాణాలుండవు. ఇక నా రాతలకే పరిమితమవుతాను. కవిత్వం రాస్తాను, వ్యాసాలు రాస్తాను, కొన్ని నాటికలు, కథలు కూడా రాయాలి. చుట్టూ ఉన్న మనుషులకన్నా నా లాప్ టాప్ తోనే ఎక్కువ మాట్లాడుతానిక. అక్షరాలు మానవజాతి కనుగొన్న గొప్ప స్నేహితులు. వాటితో మనం అద్భుతాలు సృష్టించొచ్చు. ఇక ఆ పనిలోనే ఉంటాను. నా బహిరంగ జీవితానికిక స్వస్తి చెప్పబోతున్నాను. బుద్ధుడూ, క్రీస్తూ లాంటి మహామహులే తమ ఉపన్యాసాలతో ప్రపంచాన్ని మార్చలేకపోయారు, ఇక నేనెంత? అని ప్రముఖ మళయాళీ కవి కె. సచ్చిదానందన్ రెండు రోజుల కింద ఫేస్ బుక్ వేదికగా ప్రకటించారు. తాను కేరళ సాహిత్య అకాడెమీ అధ్యక్ష పదవి నుండి కూడా వెంటనే తప్పుకుంటున్నట్టు ప్రకటించారు.

ఆధునిక మలయాళీ కవిత్వ వైతాళికుడు కె. సచ్చిదానందన్ నుండి ఈ ప్రకటన వెలువడగానే, దేశవ్యాప్తంగా సాహిత్యకారులు, సాహిత్యప్రేమికులు హతాశులయ్యారు. ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూనే, ఆయా సంస్థల్లో ఆయన లోటుని పూడ్చడం అంత తేలిక కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మలయాళీ సాహిత్య రంగం, మొత్తంగా భారతీయ సాహిత్య రంగం విచారానికి లోనయింది. ఐతే కె.సచ్చిదానందన్ బహిరంగం గా వేదికలపై కనబడకపోయినా, సాహిత్యం సృష్టించడానికే పూర్తి కాలాన్ని గడుపుతారు అని తెలియడం కొంతలో కొంత సంతోషాన్ని కలిగించే విషయం.

ఆధునిక మళయాళీ సాహిత్యాన్ని, భారతీయ సాహిత్యాన్ని ప్రేమించే అందరికీ కె. సచ్చిదానందన్ చిరపరిచితమైన గొప్ప కవీ, సాహిత్యకారుడూ. ప్రగతిశీల మానవీయభావాల్ని ప్రేమించేవారికందరికీ తన కవిత్వం ద్వా రా, రచనల ద్వారా అత్యంత సన్నిహితులు. గత యాభై ఏళ్లుగా నిర్విరామంగా మళయాలం, ఇంగ్లీష్ భాషల్లో అపారమైన సాహిత్య సృష్టి చేస్తూ అనేక సాహిత్య సంస్థ ల్లో కీలక పాత్ర నిర్వహిస్తూ ప్రగతిశీల భావాలకు మకుటాయమానంగా నిలిచారు.

కేరళ రాష్ట్రంలో త్రిస్సూర్ జిల్లా లోని పుల్లూత్ అనే చిన్న గ్రామంలో 1946 లో కోయంపరంబత్ సచ్చిదానందన్ (కె.సచ్చిదానందన్) జన్మించారు. 1968లో పుల్లూత్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంగ్లిష్ ఉపాధ్యానిగా చేరి, తర్వాత 1970లో క్రైస్ట్ కాలేజీ, ఇరింజలకుడాలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేసారు. 1992లో స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి కేంద్ర సాహిత్య అకాడమీ పత్రిక ఇండియన్ లిటరేచర్ పత్రికకు సంపాదకునిగా చేరారు. తర్వాత కేంద్ర సాహిత్య అకాడెమీ కి కార్యదర్శిగా ఎన్నికై 2006 దాకా కొనసాగారు. తన యాభై ఏండ్ల సాహిత్య ప్రస్థానంలో అనేక సాహితీ సంస్థల్లో, ఉన్నత విద్యా సంస్థల్లో అనేక పదవులు విజయవంతంగా నిర్వహించారు.

1970లో ప్రచురించిన 'కురుక్షేత్రం' అనే సాహిత్యవ్యాసాల సంకలనం, 'అంచుసూర్యన్' (ఐదు సూర్యులు) అనే కవిత్వ సంకలనాలతో కె. సచ్చిదానందన్ సాహిత్య ప్రయాణం ప్రారంభమైంది. తన సుదీర్ఘ సాహిత్య ప్రయాణంలో 38 కవితా సంకలనాలు ప్రచురించిన కె. సచ్చిదానందన్, జాతీయంగా, అంతర్జాతీయంగా పద్దెనిమిది భాషల్లో తనే సాహిత్యాన్ని ప్రకటించారు. తన సాహిత్యాన్ని తానే ఇంగ్లిష్ లోకి అనువదించారు. తన సాహిత్యం అనేక ఇతర యురోపియన్ భాషల్లోకి కూడా అనువాదమైంది. సాహిత్య విమర్శ, వచన సాహిత్యం, నాటకాలు, యాత్రాచరిత్ర ఇంకా అనేక సాహితీ ప్రక్రియల్లో అపారమైన కృషి చేసి అనేక పుస్తకాలూ, సంకలనాలు వెలువరించారు. కేంద్ర సాహిత్య అకాడెమీ తదితర అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందా రు. అనేక సంస్థలలో కీలకపాత్రల్లో పనిచేసారు. మళయాళ సాహిత్యరంగంలో మొత్తంగా భారతీయ సాహిత్య రంగంలో చెరగని ముద్ర వేశారు. 2011 లో నోబెల్ సాహిత్య బహుమతికి కూడా తన పేరు పరిశీలనలోకి వచ్చింది. 2007 లో కె,సచ్చిదానందన్ జీవితమూ, సాహిత్యం గురించి 'సమ్మర్ రైన్' అనే సినిమా కూడా నిర్మించారు. కె.సచ్చిదానందన్ కవిత్వం 'శరీరం ఒక నగరం' పేరుతో తెలుగులోకి ఎల్.ఆర్ . స్వామి అనువదించి సంకలనంగా తెచ్చారు.తన సాహిత్య ప్రయాణంలో ప్రధానంగా రాడికల్ లెఫ్టిస్ట్ భావజాలం తో ఉన్న సచ్చిదానందన్ ఒక దశాబ్దానికి పైగా తన ప్రాపంచిక దృక్పథాన్ని భావజాలాన్ని మరింత విస్తారం చేసారు. దోపిడీ, అణచివేత, పీడనాల పట్ల మౌలికాభిప్రాయాల్లో తేడాలేమీ లేకున్నా వర్గాన్ని దాటి కులాన్ని, జెండర్ ని, ఇతర అనేక వివక్షలనూ పరిగణన లోకి తీసుకుంటూ, మార్జినలైజ్డ్ సబాల్టర్న్ సమూహాల జీవితాల గురించి ఆకాంక్షల గురించి, పోరాటాల గురించి సాహిత్యం సృష్టించాలి అనే అభిప్రాయంతో ఉన్నారు. తానూ స్వయంగా సృష్టించారు కూడా. ఈ భూమీ, నీరు, గాలి అందరికీ చెందిందని, కేవలం మనుషులకు మాత్రమే కాదని, ఈ ప్రకృతిలో భాగమైన ప్రతి ప్రాణికి ఈ సహజసిద్ధమైన వనరులపై హక్కు ఉంటుందని, అవి అందరికీ సమానంగా చెందాలనే కామన్స్ తాత్విక దృక్పథం తో తానున్నట్టు ఒక ముఖాముఖిలో చెప్పారు. ఈ ప్రపంచాన్ని బలహీనుల దృష్టి నుండి, అణచివేతకు గురైన వారి దృష్టి నుండి చూడాలని అది మనుషులే కానక్కరలేదని తన అభిప్రాయంగా చెప్పారు.కె.సచ్చిదానందన్ సాహిత్య అకాడెమీలు ప్రభుత్వము నుండి స్వతంత్రంగా ఉండాలని కోరుకున్నారు. సాహిత్యకారులు అధికార కేంద్రాలకు దూరంగా ఉంటూ విమర్శనాత్మకంగా ఉండాలని, అది కేంద్రం లోనైనా, తన రాష్ట్రం లోనైనా తానూ అభిమానించే పార్టీ అయినా రచయిత విమర్శించే దృష్టిని, స్వతంత్రత ను కోల్పోకూడదని బలంగా నమ్మి ఆచరించారు. ఐతే గత కొన్ని దశాబ్దాలుగా రచయితకున్న ఆ జాగా క్రమేపీ కుంచించుకుపోతున్నదని కొంత ఆందోళన వ్యక్తం చేసారు కూడా.దేశవ్యాప్తంగా పెరుగుతున్న అసహనం, ద్వేషపూరిత భావజాలం ప్రజల సామాజిక జీవనం మీద చాలా ప్రభావాన్ని పడేస్తుందని, క్రమంగా ప్రజాస్వామిక జాగాలు కుంచించుకుపోయి వామపక్ష భావజాలం వెనుకంజ వేస్తుందని అభిప్రాయపడతారు సచ్చిదానందన్. దీనికి దేశంలో పెచ్చరిల్లుతున్న ఫాసిస్టు భావజాలం కారణమైనా, కొంత బాధ్యత వామపక్షవాదులపై కూడా ఉన్నదంటారు.

మెజారిటీ మార్క్సిస్టులు భారతీయ సంస్కృతిని, సంప్రదాయాన్ని, చరిత్రను సరిగా అర్థం చేసుకోలేదు. భారతీయ సమాజపు దేశీయ వాస్తవికతను అర్థం చేసుకోలేదు. ఎప్పుడూ వర్గం గురించే మాట్లాడారు, కులం గురించి చాలా తక్కువ మాట్లాడారు. విశ్వాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే ఆధ్యాత్మికత కూడా మానవజీవితానికి చాలా అవసరం. దాన్ని సరైన దృక్పథంతో భారతీయ సామాజిక సాంస్కృతిక నేపథ్యం లో వ్యాఖ్యానించాల్సి ఉండింది. మన జీవితాలలోని వ్యక్తిగత ఆధ్యాత్మికతను సామాజిక ఆధ్యాత్మికతతో సరిగా అనుసంధానించాల్సి ఉండింది. శ్రీ నారాయణ గురు, గాంధీ ఈ విషయం లో భిన్నంగా వ్యాఖ్యానించారు. ప్రజలు మతం పట్ల నమ్మకాల్ని ఎందుకు పెంచుకుంటారో, మతం ప్రజా జీవనంలో ఎందుకింత ముఖ్య పాత్ర నిర్వహిస్తుందో అర్థం చేసుకోవడంలో మార్క్సిస్టులు విఫలమయ్యారనే చెప్పుకోవాలి. వాళ్ళ ఆలోచనకు ఆ ప్రమాణం లేదనే చెప్పాల్సిఉంటుంది. మతం పాత్రను సరిగా అంచనా వేయకుండా, అవగాహనా చేసుకోకుండా, అన్ని అర్థాల్లో కులం నిర్వహించే పాత్రను అవగాహన చేసుకోకుండా భారతీయ సమాజపు నిర్దిష్టతను సాంస్కృతిక నేపథ్యాన్ని అంచనా వేయలేము. సరిగా ఇక్కడే మార్క్సిస్టులు విఫలమయ్యారు. దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయకపోతే, మనం ఈ ఫాసిజాన్ని ఎదుర్కోలేము దాన్ని నివారించనూ లేము అంటారు. మార్క్సిస్టులు అంబెడ్కర్ ని పట్టించుకోకుండా పెద్ద పొరపాటే చేసారు. అంబేద్కర్‌ని అర్థం చేసుకుని ఉంటే భారతీయ నిర్దిష్టత అర్థమయ్యేది. హిందూ మతమూ, బౌద్ధం అర్థమయ్యేవి. మనకు సరైన సామాజిక, సాంస్కృతిక ప్రత్యామ్నాయం దొరికేది అని తన అభిప్రాయం.అంతరర్జాతీయ సాహిత్యాన్ని, ముఖ్యంగా లాటిన్ అమెరికన్ సాహిత్యాన్ని, కవిత్వాన్ని మళయాళ ప్రజలకు తన విస్తృతమైన అనువాదాల ద్వారా అందుబాటులోకి తెచ్చిన కె.సచ్చిదానందన్, ఆ సాహిత్యంలో ఉండే సామాజిక సాంస్కృతిక నిర్దిష్టతను బలంగా ఎత్తి చూపిస్తారు. అది మనకు చాల అవసరమని తానూ బలంగా నమ్ముతారు. మన ఇతిహాసాల్లోంచి, పురాణాల్లోంచి, అనేక దృష్టాంతాలని, సామాజిక సాంస్కృతిక అంశాలను కొత్త దృక్పథంతో సబాల్టర్న్ దృక్పథంతో చూడాలి అని భారతీయ చరిత్రలో మార్జిన్స్ లోకి నెట్టివేయబడ్డ వాళ్ళ గురించి వాళ్ళ దృక్పథంతో సాహిత్యం సృష్టించాలి అని ఆయన అభిప్రాయపడతారు. వెల్లువలా ముంచెత్తుతున్న మతతత్వాన్ని సూడో దేశభక్తిని ఎదుర్కోవడానికి అవి గొప్ప సాధనాలని, వాటిని సాహిత్యంలో సమర్థవంతంగా తీసుకురావాలని కె.సచ్చిదానందన్ బలంగా నమ్మి ఆచరించారు. తానూ ఇటీవల ప్రకటించిన నా మాతృభూమి %-% ఇతర కవితలు అనే సంకలనంలో ఆ పని అద్భుతంగా చేసారు కూడా. తన కవితలను తానే అద్భుతంగా ఇంగ్లిష్‌లోకి అనువాదం చేసారు కూడా.బహిరంగ జీవితానికి ఆరోగ్య కారణాల రీత్యా దూరమైనా కె,సచ్చిదానందన్ సాహిత్య వ్యవసాయం ఆపలేదు. పైగా పూర్తికాలాన్ని దానికే కేటాయించబోతున్నారు కూడా. మనం ముందు, ముందు ఇంకా గొప్ప సాహిత్యాన్ని తన నుండి ఆశించవచ్చు. ఫాసిజం పెనుప్రమాదం ముంచుకురావడమే కాక సామజిక సాంస్కృతిక రంగాల్లో ప్రతి సంస్థలో ఫాసిస్టు భావజాలం, మెజారిటీ మతతత్వం, ద్వేషం, అసహనం, అప్రజాస్వామికత చొచ్చుకుపోయి భవిష్యత్తు ప్రమాదకరంగా మారిన ఈ సందర్భం లో ఆధునిక సాహిత్యకారుడూ, గొప్ప కవీ కె.సచ్చిదానందన్ కృషి మనకెంతో ఉత్తేజాన్ని, స్ఫూర్తినీ ఇచ్చి భవిష్యత్తు దిశా నిర్దేశం చేస్తుందనడం లో ఎటువంటి సందేహం లేదు.

**వెంకటయోగి నారాయణ స్వామి.**

## సీఎం కప్ పోటీల్లో జిల్లాను

# అగ్రగామిగా నిలపాలి అదనపు కలెక్టర్ నగేష్

**రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత**
**మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్**
**మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు లో భాగంగా 02 కే రన్ నిర్వహణ**



**(మెదక్ ప్రతినిధి)నవంబర్,3, మెదక్ టుడే న్యూస్:**
క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహవంతంగా కొనసాగింది, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం డిసెంబరు మూడవరోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధ్యాయులు జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు,తెలిపారు.మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్




మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. 2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు ,వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెదక్ టుడే
తెలుగు దినపత్రిక
బుధవారం, డిసెంబర్ 04 2024

# ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్.. 8 మంది అరెస్టు




**బెంగుళూరు:** కర్నాటక ఎగ్జామినేషన్స్ అథారిటీకి చెందిన 8 మంది సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపుల్లో స్కామ్‌కు పాల్పడినట్లు తేలింది. పోలీసుల కథనం ప్రకారం.. కేఈఏకు చెందిన అధికారులు నవంబర్ 13వ తేదీన మల్లేశ్వరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. అడ్మిషన్ల సమయంలో కొందరు సీట్లు బ్లాక్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2024-2025 సంవత్సరానికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల సీట్లను బ్లాక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.అయితే మూడు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన మేనేజ్మెంట్‌ను పోలీసులు ప్రశ్నించారు. తమ దగ్గర ఉన్న ఆధారాల ప్రకారం పోలీసులు ఆ విచారణ చేపట్టారు. ఆ తర్వాత 8 మందిని అరెస్టు చేశామని, దీంట్లో ఒక కేఈఏ ఉద్యోగి కూడా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. కొందరు బ్రోకర్లు, ఇంజినీరింగ్ కాలేజీ సిబ్బంది కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.
నిందితుల్ని కోర్టు ముందు హాజరుపరిచారు. ఆ తర్వాత వారిని 10 రోజుల పాటు కస్టడీలోకి తీసుకున్నారు. కేఈఏ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. భారతీయ న్యాయ సంహిత చట్టం కింద చీటింగ్, మోసం, ఐటీ యాక్టు నమోదు చేశారు. కాలేజీల్లో చేరాలన్న ఉద్దేశం లేని విద్యార్థులను సీట్లను బ్లాక్ చేసుకునేందుకు వాడుకున్నట్లు విచారణలో తేలింది.

# బీఆర్ఎస్ గురుకుల బాటను అడ్డుకున్న పోలీసులు.. రాకేశ్ రెడ్డి సహా కార్పొరేటర్లు అరెస్ట్



**హనుమకొండ:** హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాటఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లాలోని మడికొండలో సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ గురుకుల పాఠశాలలో బిఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తతబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ల ఆధ్వర్యంలో గురుకుల బాట సందర్శన నిమిత్తం ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన వెళ్లిన టిఆర్ఎస్ నాయకులను

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐదుగురు వైద్య విద్యార్థులు మృతి



**హైదరాబాద్ :** కేరళ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు మెడికల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పో యారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయా య్యరు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలప్పుజ జిల్లాలో సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసు కుంది. వందనం మెడికల్ కళాశాలలో ఎం బీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు గురువాయుర్ నుంచి కాయంకులంకు కారులో బయల్దేరారు. మార్గం మధ్యలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కేఎస్ఆర్టీసీ బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మిగతా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా ఇద్దరిని అలప్పుజ జిల్లా మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులను మహమ్మద్, ముహాసిన్, ఇబ్రహీం, దేవానంద్, శ్రీదీప్‌లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో బస్సులోని నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# గోల్డెన్ టెంపుల్ వద్ద సేవాదార్ డ్యూటీ చేసిన సుఖ్‌బీర్ బాదల్



**న్యూఢిల్లీ:** శిరోమణి అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మంగళవారం అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్ గేటు వద్ద సేవాదార్ డ్యూటీ నిర్వహించారు. మతపరమైన శిక్షకు సంబంధించిన ఫలకను మెడలో వేసుకున్న ఆయన.. మరికొంత మంది నేతలతో కలిసి డ్యూటీ చేశారు. శ్రీ అకాల్ తక్త్ సాహిబ్ కింద ఆయనకు ఆ శిక్షను ఖరారు చేశారు. సాద్ నేత సుఖ్‌దేవ్ సింగ్ దిండ్సా కూడా మెడలో ఫలకను, చేతిలో బల్లాన్ని పట్టుకుని.. గేటు వద్ద సెంట్రీ విధులు నిర్వహించారు. సేవ చేయాలన్న ఆదేశం ఇచ్చారని, ఇది దేవుడు ఇచ్చిన ఆదేశంగా భావిస్తానని, అకాల్ తక్త్‌లో భాగంగా ఇది జరిగిందని, గేటు వద్ద కూర్చుంటానని, లంగర్‌లో కూడా సేవ చేయనున్నట్లు సుఖ్‌బీర్ బాదల్ తెలిపారు.సుఖ్‌బీర్ మతపరమైన ఉల్లంఘనలకు పాల్పడినట్లు సిక్కు పెద్దలు ఇటీవల తీర్మానించారు. టంకయ్యగా ఆయనకు ముద్ర వేశారు. దీంతో శిక్షలో భాగంగా ఇవాళ సుఖ్‌బీర్ సేవలో పాల్గొన్నారు. శిరోమణి అకాలీదళ్ నేత బిక్రమ్ సింగ్ మాజితియా .. గోల్డెన్ టెంపుల్‌లోని లంగర్‌లో పాత్రలను శుభ్రం చేశారు. గిన్నెలు శుభ్రం చేయడంతో పాటు షూ కూడా శుభ్రం చేయాలని మాజితియాకు శిక్ష వేశారు

# అదానీ అంశం.. లోక్‌సభలో విపక్ష ఇండియా కూటమి ఎంపీల ఆందోళన




**హైదరాబాద్ :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మంగళవారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇవాళ కూడా విపక్షాలు ఆందోళనకు దిగారు. గౌతమ్ అదానీ వ్యవహారంపైచర్చకు ఇండియా కూటమి ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేప ట్టారు. ఉదయం సమావేశాలు ప్రారంభానికి ము ందు పార్లమెంట్ ఆవరణకు చేరుకున్న ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు.

# నర్సారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తూప్రాన్,డిసెంబర్,3,మెదక్ టుడే న్యూస్.**
తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ముగ్దులై తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ మరియు తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి సమక్షంలో మంగళవారం రోజు రావెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాద రామచంద్రం తన అనుచరులు 20 మందితో మరియు బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగం రాములు 10 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జిన్న భగవాన్ రెడ్డి, కొడిప్యాక నారాయణ గుప్తా, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి, రాముని గారి శ్రీశైలం గౌడ్, చింతా రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, దీపక్ రెడ్డి ,నాగరాజు గౌడ్, అనిల్, ఎండి ఉమార్, అజార్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సివిల్స్ లో అలిండియా మొదటి ర్యాంకర్ దివ్యంగురాలే కలెక్టర్

**దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.**
**దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు కలెక్టర్**
**దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది.**
**వికలాంగులకు సమాన న్యాయం సమాన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు న్యాయ సేవా సహాయ సహకారాలు అందిస్తాం సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్**
**ఆత్మస్థైర్యంతో వికలాంగులు అన్ని రంగాల్లో ముందుండాలి అడిషనల్ ఎస్పీ మహేందర్**
**ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు.**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**







**(మెదక్ ప్రతినిధి)నవంబర్,3, మెదక్ టుడే న్యూస్:**
మంగళవారంజిల్లా కేంద్రంలోని మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి డబ్ల్యూ స్వరూప, డిపిఆర్ఓ రామచంద్ర రాజు తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను ప్రారంభించారు.ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్ తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టంఅని అన్నారు.దివ్యాంగుల హక్కుల చట్టం –



2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21కి పెంపులి చేసినట్లు వివరించారుఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డిఎం తో సంప్రదించి చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు జి-32 ఆఫీసులో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్ తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయన్నారు దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలి అనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు.జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగాదివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.అడిషనల్ ఎస్ పి మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, చెప్పారు.అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు.మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇంచార్జ్ శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# స్నాప్ డ్రాగన్ 8 ఎలీట్ చిప్ తో బెస్ట్ పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ 'ఐక్యూ 13' లాంచ్

**హైదరాబాద్ :** ఐక్యూ తన ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్ ఐక్యూ 13 ను మంగళవారం, డిసెంబర్ 3వ తేదీన భారత్ లో లాంచ్ చేసింది. రియల్ మీ జీటీ 7 ప్రో తర్వాత క్వాల్ కాం స్నాప్ డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్ పై పనిచేసే రెండో ఫోన్ ఈ ఐక్యూ 13.ఐక్యూ 13 ధరఐక్యూ 13 12/16 జీబీ ర్యామ్, 256/512 జీబీ యూఎఫ్ఎస్ 4.1 స్టోరేజ్ వేరియంట్లలో లభిస్తుంది. లెజెండ్ (వైట్), నార్డో గ్రే అనే రెండు కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంది.12 జీబీ/256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.54,999గానూ, 16 జీబీ/512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.59,999గానూ నిర్ణయించారు. ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ కార్డులపై రూ.3,000 ఇన్స్టంట్ డిస్కౌంట్ పొందవచ్చు.
ఐక్యూ 13 స్పెసిఫికేషన్లు8.13 ఎంఎం మందం, 213 గ్రాముల బరువుతో ఐక్యూ 13 స్మార్ట్ ఫోన్ వస్తుంది. కెమెరా ఐలాండ్ అంచుల చుట్టూ ఆర్జిబి హాలో లైట్ ఉంది. దీనిని ఛార్జింగ్, నోటిఫికేషన్లు, కాల్స్, సంగీతం వినడంతో సహా వివిధ సందర్భాలకు పర్సనలైజ్ చేసుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 6.82-అంగుళాల 8 టి ఎల్టిపిఓ 2.0 అమోలెడ్ డిస్ప్లే ఉంది. ఇంతకు




ముందు చెప్పినట్లుగా, ఐక్యూ 13 లేటెస్ట్ క్వాల్కామ్ స్నాప్డ్రాగన్ 8 ఎలీట్ ఎస్ఓసితో పనిచేస్తుంది. ఇది అడ్రినో 830 జిపియుతో జతచేయబడి ఉంది. 144 ఎఫ్ పీఎస్ గేమ్ ఫ్రేమ్ ఇంటర్ పోలేషన్, 2కే సూపర్ రిజల్యూషన్ కలిగిన ఈ ఫ్లాగ్ షిప్ డివైజ్ ను ఐక్యూ తన సొంత సూపర్ కంప్యూటర్ చిప్ క్యూ2 చిప్ సెట్ తో రూపొందించింది.50 ఎంపీ ట్రిపుల్ కెమెరాఆప్టిక్స్ విషయానికొస్తే, ఐక్యూ 13లో 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ సెన్సార్, 50 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ లెన్స్, 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 816 టెలిఫోటో లెన్స్ తో ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. ముందువైపు సెల్ఫీలు, వీడియో కాలింగ్ అవసరాలను తీర్చే 32 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఐక్యూ 13లో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది.ఇది 120 వాట్ ఫాస్ట్ ఛార్జర్ తో కేవలం 30 నిమిషాల్లో 1-100 శాతం వరకు వెళ్తుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత లేటెస్ట్ అందిస్తోంది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..